# ఇప్పటి న్యాయం

-కోపూరి పుష్పాదేవి

జోరున వాన కురిసి వెలిసింది. అభ్యంగన స్నానమాడి వచ్చిన అతివలా అందంగా ఉంది ప్రకృతి.

"అమ్మా కావ్యా లేమ్మా... చాలా టైమయింది. కాలేజీకి వెళ్ళేలోపల మీ స్నేహితురాలింటికి వెళ్ళి ఏదో పుస్తకం తీసుకోవాలన్నావు కూడా. అప్పుడే ఏడున్నర అయిపోయింది లేమ్మా..."

కామేశ్వరి కావ్యను నిద్రలేపడం అది మూడోసారి.

"ఊఁ... ఊఁ... లేస్తున్నా..." అంటూ కావ్య మరోవైపు తిరిగి పడుకుంటోంది.

ఆరోజు కావ్యకు ఎందుకో చాలా బద్ధకంగా ఉంది. నానమ్మ మేలుకొలుపు ఆ అమ్మాయికి జోలపాటలాగా విన్పిస్తూ మరింత నిద్ర వస్తున్నట్టుగా ఉంది. ఆమెకు తన ఇల్లూ, తల్లీ గుర్తుకొచ్చారు. సంగీతం క్లాసూ, డాన్సు క్లాసూ అంటూ పొద్దున్నే తల్లి చేసే హడావుడి గుర్తొచ్చింది. అప్పుడయితే తనీపాటికి ఒక క్లాసుకి వెళ్ళిరావడం కూడా అయిపోయేది. ఇప్పటి లా ప్రశాంతతే ఉండేది కాదు. నాలుగో పిలుపుకు మెల్లగా లేచింది కావ్య.

ఆ అమ్మాయి చైతన్యలో సీనియర్ ఇంటర్ బైపీసీ చేస్తోంది. మొన్నటి వరకు తల్లిదండ్రులతో హైదరాబాద్‌లో ఉండి చదువుకునేది. తండ్రి కారుణ్య బీ.యస్.యస్.యల్.లో ఇంజనీరు. అతనికి అస్సామ్‌కు ట్రాన్స్‌ఫర్ అవడంతో కూతుర్ని అక్కడకు తీసుకెళ్ళడం ఇష్టంలేక తన తల్లి దగ్గరకు విజయవాడ పంపాడు.

మనుమరాలు తన దగ్గర ఉండడానికి రావడం కామేశ్వరికి కొండంత సంతోషాన్నిచ్చింది. ఆమెకిక నిత్య దీపావళే. ఆమెకు కారుణ్య ఏకైక సంతానం. ఈ మధ్య భర్త చనిపోయి ఒంటరిదయినా, కొడుకూ, కోడలూ తమ దగ్గరకు వచ్చి ఉండమని ఎంత బ్రతిమాలినా వెళ్ళేది కాదు. ఆమెకు తన సొంత ఊరూ, సొంత ఇల్లూ అంటే అంత ఇష్టం.

స్నానం చేసి వచ్చిన కావ్యకు చక్కగా రెండు జడలు వేసి, పూలు, టిఫిను పెట్టి కుందనపు బొమ్మ వంటి మనుమరాలిని కళ్ళ నిండుగా చూసుకుంది కామేశ్వరి.

"మామ్మా నేను స్నేహా వాళ్ళింట్లో పుస్తకం తీసుకుని, అటునుంచటే కాలేజీకి వెళ్ళిపోతాను" చెయ్యి ఊపుతూ చెప్పి వెళ్ళిపోయింది కావ్య. కామేశ్వరికి ఇదివరకు కాలక్షేపం అవడం కొంచెం కష్టంగా ఉండేది. ఇప్పుడు మనుమరాలు రావడంతో ఆ సమస్య తీరిపోయింది. అదీగాక ఆమెకు కొద్దిగా సాహిత్యాభిలాష ఉన్నది. చాలామంది అనుకుంటున్నట్లు ఈ

## అశ్రువు...

తల్లి కడుపులో నుంచి బయిటపడిన నాడే
నీకు తెలియకుండా పరిచయమైన నేస్తాన్ని నేను...
గుర్తుందా..? వళ్ళంతా నలుగుపెట్టి తలస్నానం
చేయించినపుడు...
పక్కింటి కుర్రాడు చేతిలో పీచుమిఠాయి
లాక్కుపోయినడు...
నిన్ను ఆత్మీయంగా అక్కున చేర్చుకున్నదెవరు...?
బడికెళ్ళనని మారాం చేసిన నిన్ను అమ్మ
మందలించినపుడు
పాఠాలు అప్పజెప్పలేదని పంతులమ్మ బెత్తంతో
కొట్టినపుడు...
ఇలా ఎన్నో సందర్భాలలో నీ జీవితంలో
పెనవేసుకుపోయిన బంధాన్ని...
నీ మనసైన స్నేహాన్ని..
నిన్ను అప్పుడప్పుడు ఆనందపరిచే అందరికన్నా
నీ ఆప్యాయ నేస్తాన్ని...
నీ కన్నతల్లి నీకు దూరమైనప్పుడు
నిన్ను ఓదార్చిందెవరు నేను కాదూ...
నీ బిడ్డలు నిన్ను వృద్ధాశ్రమంలో చేర్చినపుడు
నువు నిజ్జంగా ఆశ్రయించిదెవరిని... నన్నే కదా..!
మరి నువ్వు ఈ లోకాన్ని వీడి వెళ్తున్నప్పుడు
నీ వాళ్ళకు నన్నప్పగించి పోతావా...?
ఈ ఒడిదుదుకుల మానవ మజిలిలో
ఆద్యంతాలకు మూలం నేను
మరి నన్నెందుకు ఇక్కడ ఉంచేస్తావ్...
ఈ 'కన్నీటి' వ్యథ నీకు విన్పించదా...!!

-ఆరిపాక ప్రభాకర్

కాలంలో కూడా మంచి సాహిత్యం రాకుండా పోవడంలేదు. పత్రికల ప్రచురణకర్తలకు ఎంత వ్యాపార దృష్టి ఉన్నా, సామాజిక స్పృహ కలిగిన మంచి కథలూ, మంచి మంచి నవలలూ కొన్నయినా ప్రచురిస్తూ సాహితీ సేవ చేస్తూనే ఉన్నారు. టెలివిజన్లో కూడా సాగతీత సీరియళ్ళూ, క్రైమ్ కథలే కాక అప్పుడప్పుడు వాయిస్ ఆఫ్ ఆంధ్ర, బ్రెయిన్ ఆఫ్ ఆంధ్ర, మువ్వల సందడి, లిటిల్ ఛాంప్స్, నవీన, నారి–భేరి, ప్రతిధ్వని వంటి మంచి కార్యక్రమాలూ ఉంటూనే ఉన్నాయి. కామేశ్వరి తను చదివిన మంచి విషయాలూ, చూసిన చక్కటి కార్యక్రమాల గురించి మనుమరాలితో చర్చిస్తూ ఉంటుంది.

ఆ మధ్య కావ్యకు తీవ్రంగా జ్వరం వచ్చింది. రక్త పరీక్షలో మలేరియా బయటపడింది. దానికితోడు వాంతులు, విరోచనాలు.. నెల రోజుల్లో కావ్య చిక్కి

> ## కోరుకుంటే మంచి మార్పు
>
> తం గురించి వ్యథచెందకు
> ఆలస్యం చేశానే అని ఆలోచించకు
> బెంగపడకు బాగుపడగలనా అని
> వృధాచేయకు ఊరకే వర్తమానాన్ని!
> కోరుకుంటే మనస్ఫూర్తిగా మంచి మార్పు
> ఈ క్షణమే కాలము నీకు చేకూర్చు!
> ఎన్నో శుభ సందేశములు విశ్వంలో
> పవిత్ర ప్రవచనములెన్నో గ్రంథాలలో
> మహాత్ములెందరో సంస్కరింప సిద్ధము
> ప్రేరేపించు ప్రదేశములనేకము ప్రకృతిలో!
> పక్షులు తమ కిలకిలా రావములతో
> నీ మార్పునకు స్వాగతం పల్కుచున్నవి
> సుగంధ సుమములు నీ హృదయ పుష్పాన్ని
> పరిమళింపసేయ విరియబాతి ఉన్నవి
> బాలభానువు లేలేత కిరణములు
> నీ ఆశయాలను ఆశీర్వదిస్తున్నవి
> మనోహర దృశ్యములు మలయ మారుతములు
> నీలోని నిగూఢ శక్తికి నిగ్గునిచ్చుచున్నవి
> అద్భుతమైన అవకాశములు ఆహ్వానిస్తున్నవి
> మహా వ్యక్తిగా మలచేందుకు ముదమున ఉన్నవి
> నీ ప్రగతికి చేయి హృదయ ప్రక్షాళన
> నెమ్మదిగా నెలకొల్పు మదిలో సంకల్ప యోచన
>
> –మల్లెమొగ్గల గోపాలరావు

సగమయింది. కావ్యకు సేవ చేసీ చేసీ కామేశ్వరీ సగమయింది. "నా గురించి నీకెంత శ్రమ మామ్మా.." కన్నీరు పెట్టుకుంది కావ్య ఒకనాడు.

"నువ్వెవరూ... నేనెవరే పిచ్చిమొహమా... మరెప్పుడూ అలా మాట్లాడకు" గదిమింది కామేశ్వరి.

"నీలాంటి మామ్మ ఉండడం నా అదృష్టం" నానమ్మను గట్టిగా కౌగలించుకుంది కావ్య.

ఆమెకు జ్వరం వచ్చినప్పుడు కారుణ్యా దంపతులు ట్రెనింగ్ నిమిత్తం అమెరికాలో ఉన్నారు. కూతుర్ని చూడడానికి రాలేకపోయారు.

ఆరు నెలలు గడిచాయి. కొన్ని రోజులుగా కావ్య కాలేజీ నుంచి ఆలస్యం వస్తోంది. అడిగితే ఏవో కుంటి సాకులు చెప్తోంది. కామేశ్వరిని ఏదో అనుమానం పీడించసాగింది. కావ్యలో మార్పు కనిపిస్తోంది.

"ఏమిటీ పిల్ల...? దీనికేమయింది అసలు.." కామేశ్వరి మనసు అల్లకల్లోలమవుతోంది.

"ఏమిటో చెప్పమ్మా..." అని ఎన్ని విధాలుగా అడిగినా చెప్పదు. ఇలా కాదని కామేశ్వరి కావ్య ప్రాణమిత్రురాలయిన స్నేహను చాటుగా అడిగింది.

"నిజమే మామ్మగారూ, కావ్య ఈ మధ్య కిషోర్ అనే మా క్లాస్‌మేట్‌తో క్లోజ్‌గా తిరుగుతోంది. క్లాసులక్కూడా సరిగ్గా హాజరవడం లేదు. అసలే ఆ అబ్బాయి అంత మంచివాడు కాదు. ఈ విషయంలో నేను తనను హెచ్చరించాను కూడా. కానీ కావ్య నా మాట విన్పించుకోవడంలేదు. పైగా నాతో మాట్లాడడం మానేసింది" బాధగా చెప్పింది స్నేహ.

ఆ రాత్రి పడుకునే ముందు కామేశ్వరి కావ్యను దగ్గరకు తీసుకుని "అమ్మా... కావ్యా నువ్వింకా చిన్న పిల్లవు. జీవితం అంటే ఏమిటో తెలియదు నీకు. ఈ వయసులో ప్రేమంటే గొప్ప ఆకర్షణగా ఉంటుంది. ఈ చెత్త సినిమాలు చూసి చూసి ప్రేమించడమూ, ప్రేమించబడడమూ అదేదో చాలా చాలా గొప్ప పనిగా ఫీలవుతుంటారు. ఆ భావనలో ఎవరో ఒకరిని ప్రేమించి మోసపోతుంటారు. చదువు పూర్తయి, ఉద్యోగం వచ్చి, జీవితంలో నిలదొక్కుకునే వరకు ప్రేమ జోలికి పోనని నాకు మాట ఇవ్వు.." అన్నది కామేశ్వరి.

"ఫలానా టైములో, ఫలానా వాడిని కావాలని కోరుకుంటే కలిగేది ప్రేమ కాదు మామ్మా... ప్రేమంటే అకస్మాత్తుగా, అనుకోకుండా ఒకరిపై మనకు జనించే భావం... అది నిర్వచించలేని అనుభూతి'' అదొకలాంటి తన్మయత్వంలో చెప్పింది కావ్య.

"ఒహో... నువ్వింకా చిన్నపిల్లవనుకున్నాను. చాలా ఎదిగిపోయావన్నమాట. ఏదేమైనా నువ్విక ఆ కిషోర్‌ను కలవడానికి వీల్లేదు. బుద్ధిగా చదువుకునేటట్లయితేనే నా దగ్గర ఉండు. లేదంటే మీ అమ్మా నాన్న దగ్గరకు వెళ్ళిపో" అన్నది కామేశ్వరి కోపంగా.

ఈ సంఘటన జరిగాక ఓ నెల రోజులు బుద్ధిగా ఉన్నది కావ్య. తరువాత మళ్ళీ మొదటికి వచ్చింది.

కామేశ్వరికి ఏమీ పాలుపోవడంలేదు. కావ్య సంగతి ఏం చెయ్యాలో, ఎలా చెయ్యాలో ఆమెకేమీ అర్థం కావడంలేదు. ఎటూ తోచక, ఎందుకైనా మంచిదని విషయం కొడుక్కి తెలియజేద్దామనుకుని ఫోను చేసింది. కొడుకు ఇంట్లో లేడు కాబోలు కోడలు మాట్లాడింది.

"ఏమ్మా, ఏమిటి సంగతులు.. అబ్బాయి లేడా ఇంట్లో...?"

"ఆఫీసులో ఏదో పెద్ద సమస్య వచ్చిందట అత్తయ్యగారూ... ఆయన ఆ చీకాకులో ఉన్నారు. ఆ పనిమీదే ఇప్పుడు బయటకు వెళ్ళారు. మీరూ, కావ్యా కులాసానే కదా..." అడిగింది కోడలు.

అసలే ఏదో సమస్యతో ఇబ్బంది పడుతున్న వాళ్లకి కావ్య సంగతి చెప్పబుద్ధి కాలేదు కామేశ్వరికి.

"ఆఁ ఆఁ మేమిద్దరం బాగానే ఉన్నామమ్మా... ఉంటాను" ఫోను పెట్టేసింది కామేశ్వరి.

ఆరోజు కూడా కాలేజీ నుంచి ఆలస్యంగానే వచ్చింది కావ్య. ఫ్రెష్ అయ్యి పుస్తకాలు ముందు పెట్టుకు కూర్చుంది. కానీ, ఆమె ధ్యాస చదువు మీద లేదు.

కావ్యను అలా చూసిన కామేశ్వరి మనసు కెలికినట్లు అయింది. "దీనికి నిండా పదహారు ఏళ్ళు కూడా లేవు. అప్పుడే ప్రేమలూ.. దోమలూ... ఇదంతా ఇప్పటి సాంస్కృతిక కాలుష్య ప్రభావమా..? లేక ఆ కిషోర్ ప్రభావమా..? ఏదేమైనా మన బంగారం మంచిదయితే ఎవరూ ఏమీ చేయలేరు. ఇంకా బోలెడంత చదువూ, ఉద్యోగమూ, ఉజ్వల భవిష్యత్తూ ఇవేవీ ఆలోచించకుండా ఇంత లేత వయస్సులో ప్రేమ మైకంలో పడిన మనుమరాలిని చూస్తే ఆమెకు అరికాలి మంట నెత్తికెక్కింది.

"ఏమే కావ్యా... నేను చెప్పినదంతా గాలికి వదిలేసి ఇంకా ఆ కిషోర్‌తో తిరుగుతూనే ఉన్నావన్న మాట..." అడిగింది కామేశ్వరి ఆవేశంగా.

"లేదు మామ్మా... నిజంగా ఈవేళ కాలేజీలో ఎగ్స్ట్రా క్లాసు పెట్టారు" తత్తరపాటు పడింది.

"మరి, ఇదేమిటి... ఈరోజు తారీకుతో ఆ కిషోర్ లౌ లెటర్... ఇది ఎక్కడి నుంచి వచ్చింది...?"

"మామ్మా.. అదీ.. అదీ..." నీళ్ళు నమిలింది కావ్య.

"నీకసలు బద్ధుందంటే... నువ్వసలు జ్ఞానమున్న దానివేనా..? నీ వయసెంత, ఈ పనులేమిటి? కన్నూ మిన్నూ కానక ప్రవర్తిస్తే మట్టిగొట్టుకు పోతావు. ఛీ.. ఛీ... నువ్వసలు నా మనుమరాలివని అనుకోవడానికే సిగ్గేస్తోంది..." కోపంతో వణికిపోతోంది కామేశ్వరి.

నాన్నమ్మకు ఏం జవాబు చెప్పాలో కావ్యకు తెలియలేదు. ఏడుస్తూ గదిలోకి వెళ్ళి తలుపు బిగించుకుంది. తరువాత కామేశ్వరి ఎంత పిలిచినా, ఎంత బ్రతిమాలినా ఆ రాత్రంతా కావ్య తలుపు తియ్యలేదు. కామేశ్వరి పిలిచి, పిలిచి తలుపులు బాది బాది అలసిపోయి సోఫాలో వాలింది. ఆమెకు అక్కడే గాఢంగా నిద్రపట్టి తెల్లవారి ఐదు గంటలకు మెలకువ వచ్చింది.

"అయ్యో... కావ్య.. చిన్న పిల్ల.. దాన్ని ఎన్ని తిట్టాను.. ఎంత బాధపెట్టాను.. అన్నం కూడా తినలేదు. రాత్రంతా ఏడుస్తూనే ఉందో ఏమిటో.. పిచ్చి సన్నాసి.." లబలబలాడుతూ కావ్య గదిలోకి వెళ్ళిన ఆమె నిశ్చేష్టురాలయింది. ఎందుకంటే అక్కడ కావ్యగానీ, ఆమె బట్టలు గానీ, పుస్తకాలు కానీ కనపడలేదు.

"ఎంత పని చేశావే కావ్యా...?" ఆమె ఆదుర్దాగా కావ్య స్నేహితురాళ్ళందరి ఇళ్లకూ ఫోన్లు చేసింది. ఎవరింటిలోనూ కావ్య లేదు. కామేశ్వరిలో కంగారు ఎక్కువయింది. ఈ సంగతి కొడుకూ, కోడళ్ళకెలా చెప్పాలో ఆమెకి అర్థం కాలేదు. అయినా చెప్పక తప్పలేదు.

మరునాడు కామేశ్వరికి అస్సామ్ నుంచి ఫోను వచ్చింది. "అమ్మా నువ్వు కంగారు పడకు. కావ్య ఇక్కడికి వచ్చేసింది..." అని.

ఆమె ప్రాణాలు కుదుట పడ్డాయి. "ఫోను దానికివ్వు..." అన్నది కొడుకుతో.

"అది నీతో మాట్లాడదట. ఇక అక్కడికి రాదట" అన్నాడు కారుణ్య. కోడలు భర్తకు వంత పాడింది.

నిర్ఘాంతపోయింది కామేశ్వరి. "అయితే తాతా మామ్మలకు మనుమలకు పెట్టే హక్కే కానీ, తిట్టే హక్కు లేదా..?" ఆమె అంతరంగం ఆక్రోశిస్తోంది. ■